క్లుప్తంగా

మార్కెట్ నిర్మాణ పనుల పరిశీలన

ప్రొద్దుటూరు : స్థానిక శివాలయం ఎదురుగా నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి శుక్రవారం పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ ఇంజనీర్ సాయిక్రిష్ణ, కేసీపీ ప్రాజెక్టు ఇంజనీర్లతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం వైపు నుంచి నిధుల కొరత లేదని, వేగంగా పనులు చేయాల్సిన బాధ్యత మీపైనే ఉందని అధికారులతో అన్నారు. రూ.53 కోట్లతో మార్కెట్‌ను నిర్మిస్తున్నామని, రాష్ట్రంలో ఎక్కడా ఇంత గొప్ప మార్కెట్‌ను అన్ని వసతులతో నిర్మించలేదన్నారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు, మార్కెట్ వ్యాపారులు ఉన్నారు.

పంట నమోదు చేయించుకోవాలి

చాపాడు : మండల వ్యాప్తంగా రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలను ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మ్యాగీ తెలిపారు. రైతులందరూ తమ గ్రామ సచివాలయాల పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. పంట నమోదు చేయించుకోవడం ద్వారా రైతులకు పంటల బీమా, పంట మద్దతు ధర, ఇన్‌పుట్ సబ్సిడీ, రైతు భరోసా లాంటి పథకాలకు అర్హులవుతారని ఆయన వివరించారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠంలోని ఆర్‌సీఎం ప్రాథమికోన్నత పాఠశాల, మల్లేపల్లిలోని జెడ్పీ హైస్కూల్‌లో 509 మంది విద్యార్థులకు గురువారం దుస్తులు పంపిణీ చేశారు. పోరుమామిళ్లకు చెందిన ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గీత, చిత్తా తోమస్‌రెడ్డి దంపతులు క్రిస్మస్, 2024 నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేసినట్లు సంస్థ ప్రతినిధులు శ్రీకాంత్‌రెడ్డి, ప్రసాద్ రెడ్డి తెలిపారు. గత 20 ఏళ్లుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, భవిష్యత్తులో కూడా చేపడతామని తెలియజేశారు.

స్వచ్ఛంద పదవీ విరమణ



ఉపాధ్యాయురాలు నాగదేవి దంపతులను సన్మానిస్తున్న ఎంఈఓలు, ఉపాధ్యాయులు

ప్రొద్దుటూరు కల్చరల్ : మండలంలోని అమృతానగర్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయురాలు సాధు నాగదేవి స్వచ్ఛంద పదవీ విరమణ సన్మాన సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నాగదేవి విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఆమెకు పూలమాల వేసి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓలు సావిత్రమ్మ, శోభారాణి, ప్రధానోపాధ్యాయురాలు విమలమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం

చాపాడు : చాపాడు సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద గల శ్రీ కాశినాయన వృద్ధాశ్రమంలో గురువారం సిద్ధారెడ్డిపల్లెకు చెందిన కొండారెడ్డి గారి శ్రీరాములరెడ్డి, స్వాతి కుటుంబీకులు వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. తమ కుమార్తె విద్య శ్రీ జన్మదినం సందర్భంగా అన్నదానం చేశామని వారు తెలిపారు.

ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

దువ్వూరు : మండలంలోని పుల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన కానాల ఓబుళ కొండారెడ్డిని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు గురువారం ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కన్వీనర్ శెట్టిపల్లె నాగిరెడ్డిలను వారి నివాసంలో కలసి ఘనంగా సత్కరించారు. తనకు ఈ పదవి ఇచ్చినందుకు ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ చిరాకి బాషా, నాయకులు శంకర్‌రెడ్డి, కోగటం వీరారెడ్డి, గోపిరెడ్డి ఓబుళరెడ్డి, ఖాజాపీర్ పాల్గొన్నారు.

సీఎం చేసిన మేలు మరువలేనిది

బద్వేలు అర్బన్ : ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలు మరువలేనిదని వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ డిపో అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వి.సుబ్బయ్య, ఎ.సుందరయ్యలు తెలిపారు. గురువారం స్థానిక డిపో గ్యారేజ్ ఎదుట నిర్వహించిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు గుర్తింపునిచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, గుర్తింపు కోసం కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకటరామిరెడ్డి, వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లాచంద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫక్రుద్దీన్, జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.వెంకటేశ్వర్లులకు కృతజ్ఞతలు తెలిపారు. డిపో సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ చేసిన మేలును ఇంటింటికి వివరించండి



మైదుకూరు : వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



బద్వేలులో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకులు



ప్రొద్దుటూరులో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, తదితరులు

మైదుకూరు : కులమతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు పరచిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేసిన మేలును వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని శివపురం సచివాలయం వద్ద ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివపురం సచివాలయ పరిధిలో అమ్మ ఒడి కింద 273 మందికి రూ.1.28 కోట్లు, జగనన్న విద్యా దీవెన కింద 171 మందికి రూ.73 లక్షలు, వసతి దీవెన కింద 150 మందికి రూ.28.46 లక్షలు, రైతు భరోసా కింద 456 మందికి రూ.2.25 కోట్లు, పంటల బీమా కింద 377 మందికి రూ.1.70 కోట్లు, అన్ని రకాల పింఛన్లు 391 మందికి రూ.3.60 కోట్లు, ఈ విధంగా మొత్తం రూ.20.75 కోట్ల లబ్ధి చేకూరిందని వివరించారు. ఆ మేరకు అన్ని రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు పొందిన లబ్ధిని తెలిపే బోర్డును ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈటీపీఆర్డీ సుధాకర్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లేశ్వరరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, ఎంపీపీ థామస్, వైస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గల్లా నరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మూలె సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, ఎంపీటీసీ ఇర్షాద్, ఇడగొట్టు శేషు, గౌస్ లాజం తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపేటలో రూ.19.37 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి

చాపాడు : ప్రభుత్వం చేపట్టిన నవరత్నాలు కార్యక్రమం ద్వారా లక్ష్మీపేట గ్రామ సచివాలయ పరిధిలో రూ.19.37 కోట్లతో ప్రజలకు సంక్షేమం, గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మండల అధ్యక్షులు తెలిదేల లక్ష్మయ్య అన్నారు. మండలంలోని లక్ష్మీపేట గ్రామ సచివాలయ పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్, ఏపీకీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సచివాలయం వద్ద సంక్షేమ పథకాలు వివరాలతో కూడిన డిస్ ప్లే బోర్డును ప్రదర్శించారు. గ్రామ కూడలిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ శ్రీవిద్య, జిల్లా రైతు సలహా మండలి సభ్యులు నారాయణరెడ్డి, సచివాలయ కన్వీనర్ చంద్రమోహన్‌రెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

ఖాజీపేట : పార్టీలకు అతీతంగా అర్హతను బట్టి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్‌దేనని మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి అన్నారు. తుడుమలదిన్నె గ్రామంలో ఈ రాష్ట్రానికి సీఎం జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సంక్షేమ, అభివృద్ధి బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, తుడుమలదిన్నె సర్పంచ్ కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ గోపాల్ రెడ్డి, వేమారెడ్డితోపాటు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలి

బ్రహ్మంగారిమఠం : గ్రామ వలంటీర్లు, గృహ సారథులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని మండల అధ్యక్షులు వీరనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని తోట్లపల్లె గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిస్ ప్లే బోర్డును ప్రదర్శించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. గ్రామ వలంటీర్లకు మా నమ్మకం నువ్వే జగన్ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. సర్పంచ్ లక్ష్మీదేవి, వ్యవసాయ సలహా మండలి మండల అధ్యక్షులు రఘురామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఓబుళరెడ్డి, జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే జగనే రావాలి

దువ్వూరు : ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని మండల సచివాలయాల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని చిన్నసింగనపల్లె సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మాదం ప్రభావతి, సర్పంచ్ మల్లికార్జున, జేసీఎస్ కన్వీనర్ ఓబుళరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇరగంరెడ్డి పద్మానాభరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు అండగా నిలవండి

బద్వేలు అర్బన్ : కులం, మతం, పార్టీ చూడకుండా అన్నివర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతిఒక్కరు అండగా నిలవాలని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. విద్యానగర్ సచివాలయం పరిధిలో గురువారం ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమంలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలిపే బోర్డును ప్రదర్శించి మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సచివాలయ పరిధిలోని ప్రజలకు ప్రత్యక్ష నగదు బదిలీ, పరోక్ష నగదు బదిలీ కింద రూ.36.89 కోట్లు నిధులు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోవు ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి పుస్తకాలను విడుదల చేశారు. వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్‌రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గోపాలస్వామి, ఆర్.వి.సాయికృష్ణ, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నాగం సుబ్బారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు, మున్సిపల్ అధికారులు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని మళ్లీ గెలిపించుకుందాం

బద్వేలు అర్బన్ : పేదల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడపాడు రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ చిన్న పోలిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లేశ్వర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డిలు తెలిపారు. గురువారం చింతలచెరువు పంచాయతీ సచివాలయంలో నిర్వహించిన ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిని తెలిపే బోర్డును ఆవిష్కరించి అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం గృహసారథులకు ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కిట్లనుఅందజేశారు. మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, జయసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు వేణు, గోపాల్‌రెడ్డి, జయసుబ్బారెడ్డి, క్రిష్ణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

మేలు జరిగి ఉంటేనే ఓటు వేయండి

పోరుమామిళ్ల : మేలు జరిగి ఉంటేనే ఓటు వేయండని చేప్పే ధైర్యం ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ఉందని గురువారం పోరుమామిళ్ల 3వ సచివాలయం వద్ద జరిగిన ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సీఎం బాషా, రాజశేఖర్, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డిలు తెలిపారు. ఈ సచివాలయ పరిధిలో రూ. 21.40 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఇలాగే సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే అందరి ఆశీస్సులు జగనన్నకు కావాలన్నారు. అనంతరం వలంటీర్లకు కిట్స్ పంపిణీ చేసి అభివృద్ధిని తెలిపే బోర్డును ఆవిష్కరించి జెండాను ఎగురవేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ బాషా, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవికుమార్, మండల కోఆప్షన్ మెంబర్ అల్లా, ఎంపీటీసీ ఇస్సాక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు వసంతరాయలు, కన్వీనర్ హబీబ్, ఎంపీడీఓ వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే జగన్ రావాలి

కలసపాడు : సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుకు ఏపీకి జగన్ కావాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సగిలి సుదర్శన్ తెలిపారు. గురువారం మండలంలోని లింగారెడ్డిపల్లెలో గ్రామ సచివాలయంలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సచివాలయ పరిధిలో ప్రత్యక్ష నగదు బదిలీ, పరోక్ష నగదు బదిలీ ద్వారా రూ.25 కోట్లు లబ్ధి చేకూరిందని తెలిపారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డు, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి జగనన్న కిట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, నారాయణ యాదవ్, పురుషోత్తంరెడ్డి, సర్పంచ్ పి.గురమ్మ, ఎంపీటీసీ ఎస్.రమేష్, బాలవెంకటరెడ్డి, కె.రంగారెడ్డి, ఓబులేరెడ్డి, ఈఓపీఆర్‌డీ మురారి తదితరులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి

కలసపాడు (కాశినాయన) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని జేసీఎస్ మండల కన్వీనర్ గుండం హనుమంతరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని వరికుంట్ల గ్రామ సచివాలయంలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సచివాలయంలో ఉన్న ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి జరిగిన అభివృద్ధి, చేకూరిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సంక్షేమ పథకాల బోర్డును, వైఎస్సార్‌సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించి జగనన్న కిట్లను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బోవిళ్ళ ఓబుల్‌రెడ్డి, జయరాంరెడ్డి, సత్యనారాయణ, రామయ్య, ఈఓపీఆర్‌డీ ముజఫర్‌రహీమ్, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

సచివాలయాల ద్వారా సత్వర సేవలు

ప్రొద్దుటూరు : సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ప్రజలకు సత్వర సేవలు అందిస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ఉన్న శంకర్‌రావు వీధిలో గురువారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ప్రజలకు అందుబాటులో ఉందని తెలిపారు. వలంటీర్లు గడపగడపకు వచ్చి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకాలను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. ప్రతి వార్డులో తమ ప్రభుత్వంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. అర్హత ఉండి పథకాలు రానివారు చెబితే వెంటనే మంజూరు చేయిస్తామని చెప్పారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాల వివరాల బోర్డును ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆవిష్కరించారు. అలాగే వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్ సికిలిగిరి ఇర్ఫాన్ బాషా, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, కోనేటి సునంద, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు టంగుటూరు మారుతిప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు పోతిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి, రాయపురెడ్డి, మీగడ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగన్ మళ్లీ సీఎం కావాలి

రాజుపాళెం : వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు అందుతాయని మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గుద్దేటి రాజారాం రెడ్డి పేర్కొన్నారు. ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని తొండలదిన్నె గ్రామంలో పార్టీ కన్వీనర్ రాజారాం రెడ్డి, కొండారెడ్డి, రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నారాయణరెడ్డి ఎంపీటీసీ సభ్యురాలు గుద్దేటి సుభాషిణి పార్టీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ కొండారెడ్డి, రామచంద్రారెడ్డి ఎంపీటీసీ సభ్యుడు శివనాగిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకట రెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

తూకాల్లో తేడా వస్తే చర్యలు



కూరగాయల దుకాణంలో తూకాన్ని సరి చూస్తున్న జయదేవ్

ప్రొద్దుటూరు క్రైం : తూకాల్లో తేడా వస్తే సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ జయదేవ్ అన్నారు. స్థానిక కొర్రపాడు రోడ్డులోని కూరగాయల మార్కెట్‌లో గురువారం తూనికలు, కొలతలపైన ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ధర్మకాటా పెట్టి మార్కెట్‌కు వచ్చిన ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ తూకాల్లో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వ్యాపారులు తూకం వేసే సమయంలో సరి చూసుకోవాలన్నారు. తూకాల్లో మోసం చేసినట్లైతే తమకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రజలను మోసగించినట్లు గుర్తిస్తే సంబంధిత వ్యాపారులకు జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యల కోసం కోర్టులో హాజరుపరుస్తామని హెచ్చరించారు. అనంతరం కిరాణా, పండ్లు, కూరగాయల దుకాణాల్లోని తూకాలను పరిశీలించారు.

క్యాబ్ డ్రైవర్లకు జీతాలు చెల్లించాలి

ప్రొద్దుటూరు : మున్సిపాలిటీలో పనిచేస్తున్న క్యాబ్ డ్రైవర్లకు ఆరు నెలల నుంచి జీతాలు ఇవ్వలేదని, వెంటనే జీతాలు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యకు గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, కార్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ సమస్యను పరిష్కరించకపోతే డిసెంబర్ 4 నుంచి సమ్మెలోకి వెళతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సాల్మన్, అధ్యక్షుడు చంటి, కోశాధికారి రాఘవ, క్యాబ్ డ్రైవర్లు పాల్గొన్నారు.

శబరిమలకు అద్దె బస్సులు

మైదుకూరు : మైదుకూరు డిపో నుంచి శబరిమలకు ప్రత్యేక బస్సులను అద్దెకు నడుపుతామని డిపో మేనేజర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. భక్తులు కోరిన మార్గాల్లో, కోరినన్ని రోజులు ప్రత్యేక బస్సులను అద్దె కు ఇస్తామని ఆయన పేర్కొన్నారు. కేరళలో రాష్ట్ర ఆర్టీ సీ బస్సులకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం ఉన్నట్టు తెలిపారు. కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో ఆర్టీఓ ప న్నులు కూడా లేవని పేర్కొన్నారు. వంట మనుషులు, మణికంఠ స్వామి, అటెండర్‌తో కలిపి ఏడుగురికి తమ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్లు 7382866640, 7382865848 సంప్రదించాలని కోరారు.

అరుణాచలం క్షేత్రానికి..

కార్తీక మాసం సందర్భంగా డిసెంబర్ 9వ తేదీ శనివారం ఉదయం 6 గంటలకు మైదుకూరు ఆర్టీసీ డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సులను అరుణాచలం క్షేత్రానికి నడుపుతున్నట్టు తెలిపారు. మైదుకూరు నుంచి 9న ఉదయం 6 గంటలకు బస్సులు బయల్దేరి కాణిపాకం, వేలూరు స్వర్ణ దేవాలయం మీదుగా అరుణాచలం చేరుకుంటాయని వివరించారు. డిసెంబర్ 10న ఆదివారం తెల్లవారుజామున గిరి ప్రదక్షిణం, అరుణాచలేశ్వరస్వామి దర్శనం ముగియగానే మధ్యాహ్నం బస్సులు బయల్దేరి సోమవారం తెల్లవారుజామున మైదుకూరు చేరుకుంటాయని తెలిపారు. టికెట్ పోను రాను రూ.14,00 చెల్లించాలన్నారు.

ఎనర్జీ అసిస్టెంట్లను

సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలి



ఎనర్జీ అసిస్టెంట్ల పోస్టుకార్డుల ప్రదర్శన

పోరుమామిళ్ల : ఎనర్జీ అసిస్టెంట్లను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సుధాకర్, విజయ్‌లు కోరారు. బుధవారం పోస్టాఫీసు వద్ద పోస్టుకార్డులు ప్రదర్శిస్తూ ముఖ్యమంత్రికి పంపుతున్నామన్నారు. ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా నాలుగున్నరేళ్లుగా చక్కని పాలన చేస్తున్నదని అయితే అందులో 19 శాఖల ఉద్యోగులను నియమించి, 18 శాఖల ఉద్యోగుల పని తీరును పర్యవేక్షిస్తూ, వారికి న్యాయం చేస్తున్నారని, ఒక్క ఎనర్జీ సెక్రటరీలను విస్మరించారన్నారు. విద్యుత్ సంస్థలు సచివాలయ ఉద్యోగులకన్నా ఒక్క రూపాయి కూడా అదనంగా ఎనర్జీ సెక్రటరీలకు చెల్లించడం లేదన్నారు. ఎనర్జీ సెక్రటరీల సమస్యలు పరిష్కరించాలని, సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మైదుకూరు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హోమం

ప్రొద్దుటూరు : స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో గురువారం ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని ఘనంగా మృత్యుంజయ హోమం నిర్వహించారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అగస్త్యేశ్వరస్వామికి, రాజరాజేశ్వరిదేవిలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మృత్యుంజయ హోమంలో ఎమ్మెల్యే పాల్గొని పూర్ణాహుతిని సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, నగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి, వైఎస్సార్ సీపీ నాయకులు రాయపురెడ్డి, వనజ పాల్గొన్నారు.

భూముల పంపిణీ

ప్రొద్దుటూరు : రాజుపాళెం మండలంలోని కొట్టాల గ్రామానికి చెందిన ముగ్గురికి, వె ల్లాల గ్రామానికి చెందిన ఒకరికి కలిపి మొత్తం 5.55 ఎకరాల భూమిని అసైన్ మెంట్ కమిటీ ద్వారా భూములను మంజూరు చేశారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో హక్కు పత్రాలను అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, రాజుపాళెం ఇన్‌చార్జి తహసీల్దార్ వెంకటసాయినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా డెంటల్‌కిట్



విద్యార్థులకు డెంటల్ కిట్ ఇస్తున్న గిరిప్రణీత్‌రెడ్డి

పోరుమామిళ్ల : స్థానిక బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు గురువారం మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న బ్రయాన్స్ హాస్పిటల్ డెంటల్ విభాగం వారు ఉచితంగా డెంటల్ కిట్ పంపిణీ చేశారు. హాస్పిటల్ నిర్వాహకులు చిత్తా గిరిప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 100 మంది విద్యార్థులకు డెంటల్ కిట్ అందచేశామన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ కిట్ దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

కుక్కల నియంత్రణకు చర్యలు

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



ప్రొద్దుటూరు : ఎన్నో ఏళ్లుగా ఉన్న వీధి కుక్కల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న మున్సిపల్ పాలకవర్గం ఇదేనని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. వందేళ్ల మున్సిపల్ చరిత్రలో ఇదొక రికార్డు అని తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలోని సభాభవనంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీలో 5,500 కుక్కలు ఉన్నాయన్నారు. వీధులలో తిరిగే ఆడ కుక్కలను పట్టుకుని వెళ్లి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసిన తర్వాత ఐదు రోజులు వాటిని పోషించి వదిలి పెడతారన్నారు. ఇందుకుగాను ఒక్కో కుక్కకు రూ.1347 మున్సిపాలిటీ కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సి ఉంటుందన్నారు. సుప్రీం కోర్టు నిబంధనలను ఓ వైపు అమలు చేస్తూ మరో వైపు కుక్కలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రానున్న ఐదు నుంచి పదేళ్లలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల కారణంగా కుక్కలను అరికట్టవచ్చన్నారు. ఇందు కోసం కంపోస్టు యార్డులో కుక్కల నియంత్రణ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు.

జగన్ జన్మదినం రోజున గుర్తింపు కార్డులు ఇవ్వాలి

డిసెంబర్ 21న జరగనున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మార్కెట్ వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సమావేశంలో సూచించారు. నిబంధనలను సడలించి ప్రస్తుతం మార్కెట్‌లో వ్యాపారం చేసే వారికే నూతనంగా నిర్మించే మార్కెట్‌లో స్థానం కల్పించేలా నిర్ణయం తీసుకోవాలని కౌన్సిల్ చర్యలు తీసుకోవాలన్నారు. మూడో కాలనీ పార్కులో మరుగుదొడ్లు నిర్మించాలని కౌన్సిలర్ వెంకట సుబ్బారెడ్డి కోరారు. కార్తీక పౌర్ణమి నిర్వహించే స్థలంలో ఇతర నిర్మాణాలకు ఎలా అనుమతులు ఇచ్చారని కౌన్సిలర్ నూకా నాగేంద్రరెడ్డి ప్రశ్నించారు. ప్రజల అవసరాల మేరకు కొత్త ఫాగింగ్ మిషన్లను కొనుగోలు చేయాలని కమిషనర్ వెంకటరమణకు సూచించారు. రూ.2కోట్ల అంచనా వ్యయంతో నిర్మించి నాడు-నేడు మన బడి పనులను త్వరగా పూర్తి చేయాలని కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వైస్ చైర్మన్లు పాతకోట బంగారు మునిరెడ్డి, ఆయిల్ మిల్ ఖాజా, కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా అన్నారు. పాలకవర్గ సభ్యులు చెప్పిన ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి ఫిర్యాదులపై తక్షణం స్పందించాలని ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు.

ఉపాధ్యాయురాలికి సత్కారం



నాగలక్ష్మీదేవిని సత్కరిస్తున్న ఎంఈఓలు, ఎస్టీయూ నాయకులు

మైదుకూరు : జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా మొదటి స్థానంలో నిలిచిన మైదుకూరు మండలానికి చెందిన ఉపాధ్యాయిని నాగలక్ష్మీదేవిని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. విద్య అమృత మహోత్సవం 2022-23 సంవత్సరానికి మండలంలోని సుంకులుగారిపల్లె పాఠశాలలో పని చేస్తున్న ఎం.నాగలక్ష్మీదేవి ఉత్తమ ఉపాధ్యాయినిగా జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. ఈమెను ఎస్టీయూ నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు పద్మలత, నరహరిశర్మ మాట్లాడుతూ నాగలక్ష్మీదేవి విద్యా అమృత మహోత్సవంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడమే కాక, జాతీయ స్థాయిలోనూ మొదటి స్థానం పొందడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కమిటీ కన్వీనర్ కె.పాలకొండయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షుడు జీఆర్ మల్లేశ్వరరెడ్డి, రీజనల్ కన్వీనర్ బీకే సురేష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు రమణయ్య, బి.చెన్నకేశవప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.